

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | గురువారం 09-07-2026 | సంపుటి - 29 | సంచిక -47 | రూ : 4 | పేజీలు: 8





## 24లోపే ఎన్యూమరేషన్ పత్రం నింపి ఇవ్వాలి

### లేదంటే ఓటు గల్లంతే!

- సీఈవో కార్యాలయ శిక్షణ నోడల్ అధికారి చెన్నయ్య

హైదరాబాద్: ఎన్యూమరేషన్ పత్రాలను ఈ నెల 24వ తేదీలోపు నింపి బీఎల్‌వోలకు అందించకపోతే ఓటర్ల జాబితాలో పేర్లు ఉండవని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయ శిక్షణ నోడల్ అధికారి చెన్నయ్య స్పష్టం చేశారు. పత్రం ఇవ్వకపోతే.. ముసాయిదా జాబితా ప్రకటించిన ఈ నెల 31 తర్వాత ఫారం 6 ద్వారా కొత్త ఓటరుగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. 'ఈటీవీ తెలంగాణ' ఆధ్వర్యంలో బుధవారం చెన్నయ్యతో ఫోన్ ఇన్ కార్యక్రమం జరిగింది. ఇందులో పలువురు సందేహాలు వ్యక్తం చేయగా ఇలా సమాధానాలు ఇచ్చారు. ఎన్యూమరేషన్ పత్రం అందకపోతే ఎన్నికల సంఘం వెబ్‌సైట్, ఈసీఐనెట్ యాప్‌లో మీ పోలింగ్ బూత్‌కు సంబంధించిన బీఎల్‌వో నంబరుకు ఫోన్ చేస్తే పత్రాన్ని తీసుకొచ్చి ఇస్తారు. బీఎల్‌వోలు స్పందించకపోతే ఈఆర్వో నంబరుకు ఫిర్యాదు చేయొచ్చు. ఎస్ఐఆర్2002లో ఓటు ఉన్నవారు మొదటి బాక్సు కాలమ్‌లో నింపాలి. 2002లో తరువాయి 2లో

# ఖమ్మంలో గోద్రెజ్ ఆయిల్‌పామ్ విస్తరణ

### సీఎంకు నివేదిక అందజేత



- ప్రయివేటురంగంలో ఖమ్మంలో ఏర్పాటు
- సీఎంతో భేటీ అయిన గోద్రేజ్ ఇండస్ట్రీస్ ప్రతినిధులు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా ఆయిల్‌పామ్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ ప్రెసిడెంట్ (కార్పొరేట్ వ్యవహారాలు) రాకేష్ స్వామి, గోద్రేజ్ తరువాయి 2లో

## మూణ్నెల్లు... ఇరిగేషన్ శాఖ అప్పగించు 2లో

- నీళ్లు పారించి చూపుతా
- లేకుంటే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటా : సీఎంకి మాజీమంత్రి హరీశ్ సవాల్
- సమ్మక్క బ్యారేజీ వద్ద నీళ్లున్నా లేవంటూ నేరపూరిత నిర్లక్ష్యం



## ట్రంప్ సంచలన ప్రకటనతో భగ్గుమన్న ముడి చమురు ధరలు

- ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిందంటూ ట్రంప్ ప్రకటన
- 6 శాతానికి పైగా పెరిగిన ముడి చమురు ధరలు.
- బ్యారెల్ 80 డాలర్లకు చేరిన బ్రెంట్ క్రూడ్
- చమురు ధరల ఎఫెక్ట్.. భారీగా నష్టపోయిన భారత స్టాక్ మార్కెట్లు



అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తారాస్థాయికి చేరడంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిపోయిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో ఇవాళ చమురు ధరలు 6 శాతానికి పైగా ఎగబాకాయి. పశ్చిమాసియా నుంచి ఇంధన సరఫరాపై నెలకొన్న ఆందోళనలే ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలిచాయి. అంతర్జాతీయ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 6.52 శాతం తరువాయి 2లో



## కుండపోత వర్షం

### ఢిల్లీలో కుప్పకూలిన నాలుగంతస్తుల భవనం

- శిథిలాల కింద కొందరు చిక్కుకొని ఉంటారని భావిస్తున్న అధికారులు
- సహాయక చర్యలు చేపట్టిన అగ్నిమాపక, పోలీసు బృందాలు
- ప్రమాద సమయంలో భవనంలో కొనసాగుతున్న నిర్మాణ పనులు

2లో

## గగన్‌యాన్ కీలక పరీక్ష సక్సెస్

### పరీక్షించిన పారాచూట్లు



- గగన్‌యాన్ కోసం పారాచూట్ పరీక్ష విజయవంతం
- క్రూ క్యాప్సూల్‌ను సురక్షితంగా దించే కీలక వ్యవస్థ
- 10 పారాచూట్లతో పనిచేసే డీసిలరేషన్ సిస్టమ్
- ఐఎల్-76 విమానం నుంచి 2.5 కి.మీ. ఎత్తులో పరీక్ష
- ఇస్రో, డీఆర్‌డీవో, వైమానిక దళం, సైన్యం సంయుక్తంగా పరీక్ష నిర్వహణ

2లో

## ప్రంబనాన్ ఆలయంలో ప్రధాని పూజలు..

### 'ఓం నమః శివాయ'తో మార్మోగిన ప్రాంగణం

- ఇండోనేషియాలోని ప్రంబనాన్ హిందూ ఆలయాన్ని సందర్శించిన ప్రధాని మోదీ
- ఆలయ పునరుద్ధరణ ప్రాజెక్టును సంయుక్తంగా ప్రారంభించిన ఇరు దేశాధినేతలు
- భారత్-ఇండోనేషియా మధ్య రామాయణ, మహాభారతాల వారసత్వ బంధం ఉందన్న మోదీ

2లో



## ఎల్ఐజీ ఇళ్ల పథకానికి లోగో పోటీ

### విజేతలకు లక్ష రూపాయల బహుమతి

- జూలై 12లోగా డిజైన్లు సమర్పించాలని సూచన
- క్యూర్ పరిధిలో ఎల్ఐజీ గృహ నిర్మాణ పథకానికి లోగో

# ఖమ్మంలో గోద్రెజ్ ఆయిల్‌పామ్ విస్తరణ

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా ఆయిల్‌పామ్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ ప్రెసిడెంట్ (కార్పొరేట్ వ్యవహారాలు) రాకేష్ స్వామి, గోద్రేజ్ అగ్రోవెట్ ఆయిల్ పామ్ బిజినెస్ సీఈఓ సౌగతో నియోగి తెలిపారు. బుధవారం వారు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎమ్‌సీహెచ్చార్డీ)లోని బోధి పెవిలియన్‌లో సీఎం ఏ రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గోద్రేజ్ ప్రతినిధులు తమ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణపైన ముఖ్యమంత్రికి నివేదిక అందజేశారు. రాష్ట్రంలో తొలిసారిగా ఖమ్మం జిల్లాలో ప్రయి వేటు సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ ను త్వరలో ప్రారంభించనున్నట్టు తెలిపారు. దీనిపై పలు కీలక అంశాలపైన చర్చలు జరిపారు. ఖమ్మం జిల్లాలో రూ.300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటువుతున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా 700 మందికి పైగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఆయిల్ పామ్ ప్రాసెసింగ్, నర్సరీ, పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రం , సీడ్ గార్డెన్ ఏర్పాటు కోసం ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామంలో 113.5 ఎకరాల భూమి ని గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా గోద్రేజ్ సంస్థ ప్రతినిధులు సీడ్ గార్డెన్ కోసం అదనంగా 35 నుంచి 40 ఎకరాల భూమిని కేటాయించాలని సీఎంను కోరారు. అలాగే ప్రాసెసింగ్ మిల్ కోసం రాహదారిని విస్తరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సీఎం స్పందిస్తూ టీజీఐఐసీ ఆధ్వర్యంలో రోడ్డు విస్తరణ చేపట్టాలని ఆదేశించారు.

*** మా దేశం రండి : సీఎం రేవంత్‌రెడ్డి బృందాన్ని ఆహ్వానించిన కెనడా హైకమిషనర్ క్రిస్ కూటర్**

కెనడా తెలంగాణ మధ్య వ్యాపారం, వాణిజ్యం, పెట్టుబడులు, ఆవిష్కరణల రంగాల్లో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై విస్తృతంగా చర్చించేం దుకు తమ దేశం రావాలని సీఎం ఏ రేవంత్‌రెడ్డి బృందాన్ని కెనడా హైకమిషనర్ టు ఇండియా క్రిస్ కూటర్ ఆహ్వానించారు. బుధవారం నాడాయన మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు పలు వ్యాపార అంశాలపై చర్చలు జరిపారు. సీఎం కూడా రాష్ట్రంలో కెనడా పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు రావాలని కోరారు. మౌలిక వసతుల ప్రాజెక్టులు, పట్టణాభివృద్ధి కార్యక్రమాలు, మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు, హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ, ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టుల్లో కెనడా భాగస్వామ్యానికి ఉన్న అవకాశాలపై ఇరువురు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తెలంగాణ కెనడా మధ్య పెరుగుతున్న పారిశ్రామిక, ఆర్థిక సంబంధాలను గుర్తుచేసుకున్నారు. ఫిరాన్ టెక్నాలజీ గ్రూప్ హైదరాబాద్‌లో తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం, సీఐబీసీ హైదరాబాద్‌లో తన గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (జీసీసీ)ను ప్రారంభించడం వంటి అంశాలపై చర్చలు జరిగాయి. సీపీపీ ఇన్వెస్ట్‌మెంట్స్ హైదరాబాద్‌కు చెందిన సీటీఆర్ ఎల్‌ఎస్(CtrlS) డేటా సెంటర్స్ తో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుని ఒక బిలియన్ కెనడియన్ డాలర్ల వరకు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావడాన్ని సీఎం స్వాగతించారు. అలాగే తెలంగాణ ఐటీ, లైఫ్ సైన్సెస్, రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లో సాధించిన పురోగతిని ఈ సందర్భంగా ఆయన క్రిస్ కూటర్ బృందానికి వివరించారు. ఫార్చ్యూన్ 500 కంపెనీల గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు (జీసీసీలు) హైదరాబాద్‌ను కేంద్రంగా ఎంచుకుంటున్నాయని తెలిపారు. సౌర విద్యుత్ విస్తరణ, హరిత ఆర్థిక వ్యవస్థ వంటి అంశాలపై చర్చించారు. కెనడాకు చెందిన ప్రముఖ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో మల్టీయూనివర్సిటీ క్యాంపస్ ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించాలని కోరారు. ఈ ఏడాది డిసెంబర్‌లో నిర్వహించనున్న తెలంగాణ రెండో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌లో పాల్గొనాలని కెనడా కంపెనీలు, పెట్టుబడిదారులు, విద్యా సంస్థలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు, ఎక్స్‌అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ బి. అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ శశాంక, ఐటీ,ఈ అండ్ సీ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

*** సీఎం రేవంత్‌రెడ్డితో గుట్ట పాలక మండలి భేటీ**

యాదగిరి గుట్ట దేవస్థానానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నియమించిన నూతన పాలక మండలి చైర్మెన్, సభ్యులు... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో వారు సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాలక మండలికి ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ భేటీలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, బోర్డు చైర్మెన్ ఎం. సత్యనారాయణరెడ్డి, సభ్యులు ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి, కొణిదెల సురేఖ, విజయరాజం, పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, డా మల్లయ్య, స్వాతి కాంతమనేని, ఎం. రాఘువేందర్‌రావు, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ తదితరులున్నారు.

# గగన్‌యాన్ కీలక పరీక్ష సక్సెస్
## పరీక్షించిన పారాచూట్లు

భారత తొలి మానవ అంతరిక్ష యాత్ర గగన్‌యాన్ మిషన్‌లో మరో కీలక ఘట్టం పూర్తైంది. వ్యోమగాములు ప్రయాణించే క్రూ క్యాప్సూల్‌ను అంతరిక్షం నుంచి సురక్షితంగా భూమిపైకి తీసుకొచ్చేందుకు అవసరమైన ప్రధాన పారాచూట్ వ్యవస్థను ఇస్రో విజయవంతంగా పరీక్షించింది. దీంతో గగన్‌యాన్ మిషన్ మరో అడుగు ముందుకు వేసింది. మధ్యప్రదేశ్‌లోని షియోపూర్‌లో ఉన్న ఏరియల్ డెలివరీ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ డ్రాప్ జోన్‌లో ఈ పరీక్ష నిర్వహించారు. దీనిని 'ఇంటిగ్రేటెడ్ మెయిన్ పారాచూట్ ఎయిర్‌డ్రాప్ టెస్ట్ (IMAT 05)'గా ఇస్రో పేర్కొంది. అంతరిక్షం నుంచి భూవాతావరణంలోకి ప్రవేశించిన తర్వాత క్రూ క్యాప్సూల్ వేగాన్ని తగ్గించి సముద్రంలో సురక్షితంగా దిగేలా చేయడంలో ఈ పారాచూట్లు కీలక పాత్ర పోషిస్తాయి. గగన్‌యాన్ క్రూ మాడ్యూల్‌లో మొత్తం 10 పారాచూట్లు ఉంటాయి. ఇవి నాలుగు రకాలుగా పనిచేస్తాయి. మొదట రెండు అపెక్స్ కవర్ సెపరేషన్ పారాచూట్లు రక్షణ కవర్‌ను తొలగిస్తాయి. తర్వాత రెండు డ్రోగ్ పారాచూట్లు క్యాప్సూల్‌ను స్థిరపరిచి వేగాన్ని తగ్గిస్తాయి. ఆ తర్వాత మూడు పైలట్ పారాచూట్లు పనిచేసి మూడు ప్రధాన పారాచూట్లను తెరుస్తాయి. చివరగా ఈ ప్రధాన పారాచూట్లు క్యాప్సూల్ వేగాన్ని భారీగా తగ్గించి సముద్రంలో సురక్షితంగా దిగేలా చేస్తాయి. అనంతరం రికవరీ బృందాలు వ్యోమగాములను బయటకు తీసుకొస్తాయి. తాజా పరీక్షలో భారత వైమానిక దళానికి చెందిన ఐఎల్76 విమానం నుంచి 2.5 కిలోమీటర్ల ఎత్తు నుంచి డమ్మీ బరువుతో కూడిన ప్రధాన పారాచూట్ వ్యవస్థను వదిలారు. ముందుగా ఎక్స్‌ట్రాక్టర్ పారాచూట్, ఆ తర్వాత డ్రోగ్ పారాచూట్ పనిచేశాయి. అవసరమైన పరిస్థితులు ఏర్పడిన తర్వాత ప్రధాన పారాచూట్ విజయవంతంగా తెరుచుకుని డమ్మీ బరువు వేగాన్ని సురక్షిత స్థాయికి తగ్గించింది. గగన్‌యాన్ తొలి మానవరహిత ప్రయోగం జీ1 మిషన్‌లో ఎదురయ్యే అత్యధిక ఒత్తిడి పరిస్థితుల్లో కూడా ప్రధాన పారాచూట్ సమర్థంగా పనిచేస్తుందో లేదో నిర్ధారించడమే ఈ పరీక్ష లక్ష్యమని ఇస్రో తెలిపింది. ఈ పరీక్ష విజయవంతం కావడంతో పారాచూట్ వ్యవస్థ పనితీరుపై మరింత విశ్వాసం పెరిగిందని వెల్లడించింది. ఇస్రో, డీఆర్‌డీవో, భారత వైమానిక దళం, భారత సైన్యం సంయుక్తంగా ఈ పరీక్ష నిర్వహించాయి. గగన్‌యాన్ తొలి మానవరహిత ప్రయోగానికి ముందు కీలక వ్యవస్థలను ధ్రువీకరించే ప్రక్రియలో ఈ పరీక్షకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది.

# ట్రంప్ సంచలన ప్రకటనతో భగ్గుమన్న ముడి చమురు ధరలు

(మొదటిపేజీ తరువాయి)

(4.69 డాలర్లు) పెరిగి బ్యారెల్‌కు దాదాపు 80 డాలర్ల వద్దకు చేరింది. అదేవిధంగా, అమెరికా బెంచ్‌మార్క్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (WTI) ధర కూడా 6 శాతం (4.85 డాలర్లు) పెరిగి బ్యారెల్‌కు 75 డాలర్ల సమీపంలో ట్రేడ్ అయింది. 'ఐఏఎన్ఎస్' తన కథనంలో ఈ వివరాలను వెల్లడించింది. టర్కీలోని అంకారాలో జరుగుతున్న నాటో సదస్సు సందర్భంగా ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. హార్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులకు ప్రతిగా తమ సైన్యం రాత్రికిరాత్రి ఇరాన్‌పై కొత్త దాడులు చేసిందని ఆయన తెలిపారు. "నా వరకు ఇరాన్‌తో ఒప్పందం ముగిసిపోయింది. వాళ్లతో ఇకపై చర్చలు జరపను. వాళ్లు రోగగ్రస్తులు, హింసావాదులు. అణుబాంబు దొరికితే దాన్ని వాడటానికి కూడా వెనుకాడరు. వాళ్లతో చర్చలు జరపడం అంటే సమయం వృథా చేసుకోవడమే. వాళ్లు అబద్ధాల కోరులు" అంటూ ఇరాన్ నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ పరిణామం భారత మార్కెట్లపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపింది. ముడి చమురు ధరల పెరుగుదలతో మధ్యాహ్నం 3 గంటల సమయానికి సెన్సెక్స్ 1,900 పాయింట్లు (2 శాతానికి పైగా) నష్టపోయి 76,259 వద్ద ట్రేడ్ అయింది. నిఫ్టీ కూడా దాదాపు 600 పాయింట్లు పతనమై 23,805 వద్ద నిలిచింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ సైతం 20 పైసలు క్షీణించి 95.16 వద్ద కొనసాగుతోంది.

# ప్రంబనాన్ ఆలయంలో ప్రధాని పూజలు..

ప్రధాని నరేంద్ర మోదీ తన ఇండోనేషియా పర్యటనలో భాగంగా బుధవారం చారిత్రక ప్రంబనాన్ ఆలయాన్ని సందర్శించారు. ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోతో కలిసి అక్కడి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి ప్రధాని మోదీ 'ఓం నమః శివాయ' నామస్మరణ చేయడంతో ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది. ఈ ఆధ్యాత్మిక క్షణాలకు సంబంధించిన వీడియోను ప్రధాని తన 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. అంతకుముందు, ప్రధాని మోదీ, అధ్యక్షుడు ప్రబోవో సంయుక్తంగా ప్రంబనాన్ ఆలయ పునరుద్ధరణ ప్రాజెక్టును ప్రారంభించారు. యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన ఈ ఆలయ పరిరక్షణ, పునరుద్ధరణ పనులకు భారత్ ఆర్థిక, సాంకేతిక సహకారం అందించనుంది. ఇందుకు సంబంధించి ఇరు దేశాల మధ్య మంగళవారం కీలకమైన ఒప్పందం (లెటర్ ఆఫ్ ఇంటెంట్) కుదిరింది. ఆలయానికి వెళ్తున్న మార్గంలో ఇరు దేశాల జాతీయ జెండాలతో స్థానికులు ఘన స్వాగతం పలికారు. 10వ శతాబ్దంలో నిర్మించిన ప్రంబనాన్, ఇండోనేషియాలోనే అతిపెద్ద హిందూ దేవాలయాల సముదాయం. ప్రధానంగా ఇది త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు అంకితం చేయబడింది. ఈ సముదాయం నడిబొడ్డున 47 మీటర్ల (154 అడుగులు) ఎత్తుతో శివాలయం అత్యంత ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. ఈ ఆలయ గోడలపై రామాయణ గాథలను వర్ణించే అద్భుతమైన శిల్పాలు చెక్కబడి ఉన్నాయి. ఇది ఒకప్పుడు దాదాపు 240 చిన్న, పెద్ద ఆలయాలతో ప్రపంచంలోనే అతిపెద్ద హిందూ క్షేత్రాలలో ఒకటిగా విలసిల్లింది. ఈ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, భారత్ ఇండోనేషియా మధ్య కేవలం సముద్ర సంబంధమే కాదని, శతాబ్దాల నాటి చారిత్రక, సాంస్కృతిక బంధం ఉందని అన్నారు. "మన సంబంధాల మూలాలు రామాయణ, మహాభారతాల ఉమ్మడి వారసత్వంలో ఉన్నాయి. బోరోబుదూర్, ప్రంబనాన్ వంటి అద్భుత కట్టడాలు మన అనుబంధానికి ప్రతీకలు" అని ఆయన ఇండోనేషియా పార్లమెంటులో ప్రసంగిస్తూ పేర్కొన్నారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, అధ్యక్షుడు ప్రబోవోతో చర్చలు జరపడంతో పాటు ప్రవాస భారతీయులతో కూడా సమావేశమయ్యారు.

# ఎల్‌ఐజీ ఇళ్ల పథకానికి లోగో పోటీ..

తెలంగాణ ప్రభుత్వం 'క్యూర్' పరిధిలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎల్‌ఐజీ గృహ నిర్మాణ పథకానికి అధికారిక లోగో రూపకల్పన కోసం తెలంగాణ హౌసింగ్ బోర్డు ప్రజల నుండి ఎంట్రీలను ఆహ్వానిస్తోంది. ఉత్తమ లోగోను డిజైన్ చేసిన విజేతకు రూ. 1 లక్ష నగదు బహుమతిని అందజేయనున్నట్లు ప్రకటించింది. ఆసక్తి గల వారు తమ డిజైన్లను 2026, జూలై 12వ తేదీ లోపు సమర్పించాల్సి ఉంటుంది. హౌసింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ వి.పి. గౌతమ్ ఈ వివరాలను వెల్లడించారు. లోగో పోటీలో పాల్గొనాలనుకునే డిజైనర్లు, విద్యార్థులు, కళాకారులు, ఇతర సృజనకారులు తమ ఎంట్రీలను హౌసింగ్ బోర్డ్ అధికారిక ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్ ద్వారా పంపవచ్చని తెలిపారు. ఇప్పటికే ఈ పథకానికి పేరు సూచించేందుకు జూన్ నెలలో నిర్వహించిన పోటీకి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. దాదాపు 14,000 ఎంట్రీలు రాగా, ప్రస్తుతం వాటిని పరిశీలిస్తున్నారు. విజేతను త్వరలోనే ప్రకటించి, పథకం ప్రారంభోత్సవ వేడుకలో బహుమతిని అందజేస్తామని హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ వి.పి. గౌతమ్ పేర్కొన్నారు.

# కుండపోత వర్షం...
## ఢిల్లీలో కుప్పకూలిన నాలుగంతస్తుల భవనం

దేశ రాజధాని ఢిల్లీని కుండపోత వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం ధాటికి వాయువ్య ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో ఒక నాలుగంతస్తుల భవనం కుప్పకూలింది. ఈ ప్రమాద సమయంలో శిథిలాల కింద పలువురు చిక్కుకొని ఉండవచ్చని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఘటనా స్థలంలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. రోహిణి సెక్టార్ 16లోని ఒక ఎంసీడీ పాఠశాల సమీపంలో బుధవారం సాయంత్రం ఈ ఉదంతం చోటుచేసుకుంది. సమాచారం అందిన వెంటనే ఢిల్లీ అగ్నిమాపక శాఖకు చెందిన నాలుగు సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. కూలిపోయిన భవనం అత్యంత పురాతనమైనదని, ప్రమాద జరిగిన సమయంలో అక్కడ కొన్ని నిర్మాణ పనులు కూడా జరుగుతున్నట్లు ప్రాథమికంగా



తెలిసింది. భారీ వర్షం కారణంగానే ఈ భవనం కూలిపోయి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. అగ్నిమాపక సిబ్బందితో పాటు పోలీసులు, పౌర సరఫరాల అధికారులు కూడా సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. శిథిలాలను తొలగిస్తూ, లోపల ఎవరైనా చిక్కుకున్నారేమోనని గాలింపు చర్యలు చేపట్టారు. అయితే, ఈ ప్రమాదంలో చిక్కుకున్న వారి సంఖ్య గానీ, మృతులు లేదా గాయపడిన వారి వివరాలు గానీ ఇప్పటివరకు అధికారికంగా వెల్లడి కాలేదు.

# మూణ్నెల్లు ఇరిగేషన్ శాఖ అప్పగించు

హైదరాబాద్ : సమ్మక్క బ్యారేజీ వద్ద 1.08 లక్షల క్యూసెక్కుల వరద నీరు పారుతున్నా ఎందుకు మోటార్లు ఆన్ చేయడం లేదని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి టి హరీశ్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నీళ్లు పుష్కలంగా ఉండి కూడా ఉమ్మడి వరంగల్ జిల్లాలో చెరువులు ఎండిపోతున్నా, ప్రభుత్వం రైతుల నోట్లో మట్టి కొడుతున్నదని విమర్శించారు. నీళ్లున్నా ఎత్తిపోయకపోవడం నేరపూరిత నిర్లక్ష్యమని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఉరితీసినా తప్పులేదని చెప్పారు. కేసీఆర్ అవసరం లేదనీ, మూడు నెలలు తనకు ఇరిగేషన్ శాఖ అప్పగించాలని, నీళ్లు పారించి చూపుతానని రేవంత్‌ను కోరారు. కన్నెపల్లి పంప్‌హౌస్ మోటార్లను ఆన్ చేసి ఎల్లంపల్లికి నీళ్లు తెస్తానని స్పష్టం చేశారు. ఒకవేళ నీళ్లు తేకపోతే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన గోదావరి జలాలు, కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇరిగేషన్‌పై కనీస అవగాహన లేదని సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి నిరూపించుకున్నారన్నారు. అబద్ధాలు చెప్పడంలో రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పోటీపడ్డారని తెలిపారు. అబద్ధాలకు నోబెల్ బహుమతి ఉంటే రేవంత్‌కు వస్తుందని చెప్పారు. కాళేశ్వరంపై రాష్ట్ర ప్రభుత్వానికి తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. సమ్మక్క బ్యారేజీ వద్ద 1.08 లక్షల క్యూసెక్కుల వరద పారుతున్నదనీ, రోజుకు 2,542 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయడానికి అవకాశముందని వివరించారు. కానీ ప్రభుత్వం 900 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తున్నదని తెలిపారు. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చెరువులు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబుకు గురుదక్షిణ కింద నీటిని కిందికి వదులుతున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తుమ్మిడిహెట్టికి అనుమతి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు తట్టెడు మట్టి తీయలేదని ప్రశ్నించారు. రూ.6,157 కోట్లు ఖర్చు చేసినా పనులు చేయకుండానే మొబిలైజేషన్ అడ్వాన్స్ పేరుతో రూ.2,328 కోట్లు తిన్నారని అన్నారు. అక్కడ నీళ్లు లేవని సీడబ్ల్యూసీ చెప్పిందనీ, మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వమే అనుమతి ఆపిందని గుర్తు చేశారు. 152 మీటర్లకు కాంగ్రెస్ అనుమతి ఇచ్చినట్టు ఒక్క లెటర్ చూపించినా వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని అన్నారు. అబద్ధం చెప్పినందుకు రేవంత్‌రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ వద్ద నీళ్లు అందుబాటులో ఉన్నాయని సీడబ్ల్యూసీ చెప్పినందునే బీఆర్ఎస్ ప్రభుత్వం అక్కడ రిజర్వాయర్ కట్టిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదించిందనీ, 18 సంస్థలు అనుమతులు ఇచ్చాయని గుర్తు చేశారు. 160 టీఎంసీల నుంచి 240 టీఎంసీలకు పెరిగిందని తెలిపారు. ఆయకట్టు 16 లక్షల ఎకరాల నుంచి 37 లక్షలకు పెరిగిందని వివరించారు. ప్రాణహిత చేవెళ్లకు భూసేకరణలో ఎకరాకు రూ.రెండు లక్షల పరిహారం ఇస్తే కాళేశ్వరం కోసం తాము సగటున రూ.11 లక్షలు చెల్లించామని అన్నారు. అందుకే ప్రాజెక్టు అంచనా వ్యయం పెరిగిందని తెలిపారు. దేశంలో అంచనాలు పెరగని ప్రాజెక్టుల నిర్మాణం జరగలేదని చెప్పారు. కొడంగల్‌నారాయణపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రూ.1,400 కోట్ల నుంచి రూ.4,350 కోట్లకు పెరిగిందని వివరించారు. కాళేశ్వరం లేకుంటే మూసీకి నీళ్లు ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్నించారు. అయితే మేడిగడ్డ వద్ద రిజర్వాయర్ కట్టొద్దని రిటైర్డ్ ఇంజినీర్ల కమిటీ చెప్పలేదని అన్నారు. రూ.ఏడు వేల కోట్లు కొట్టుకుపోయిన పోలవరం సీఈఓనే ఇప్పుడు ఎన్‌డీఎస్‌ఏ కమిటీ చైర్మెన్‌గా ఉన్నారని గుర్తు చేశారు. పోలవరంలో రూ.వేల కోట్ల నష్టం జరిగితే ఎన్‌డీఎస్‌ఏ ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు.

# ఈ నెల 24లోపే ఎన్యూమరేషన్ పత్రం నింపి ఇవ్వాలి

హైదరాబాద్: ఎన్యూమరేషన్ పత్రాలను ఈ నెల 24వ తేదీలోపు నింపి బీఎల్‌వోలకు అందించకపోతే ఓటర్ల జాబితాలో పేర్లు ఉండవని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయ శిక్షణ నోడల్ అధికారి చెన్నయ్య స్పష్టం చేశారు. పత్రం ఇవ్వకపోతే.. ముసాయిదా జాబితా ప్రకటించిన ఈ నెల 31 తర్వాత ఫారం6 ద్వారా కొత్త ఓటరుగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. 'ఈటీవీ తెలంగాణ' ఆధ్వర్యంలో బుధవారం చెన్నయ్యతో ఫోన్‌ఇన్ కార్యక్రమం జరిగింది. ఇందులో పలువురు సందేహాలు వ్యక్తం చేయగా ఇలా సమాధానాలు ఇచ్చారు. ఎన్యూమరేషన్ పత్రం అందకపోతే ఎన్నికల సంఘం వెబ్‌సైట్, ఈసీఐనెట్ యాప్‌లో మీ పోలింగ్ బూత్‌కు సంబంధించిన బీఎల్‌వో నంబరుకు ఫోన్ చేస్తే పత్రాన్ని తీసుకొచ్చి ఇస్తారు. బీఎల్‌వోలు స్పందించకపోతే ఈఆర్వో నంబరుకు ఫిర్యాదు చేయొచ్చు. ఎస్ఐఆర్ 2002లో ఓటు ఉన్నవారు మొదటి బాక్సు కాలమ్‌లో నింపాలి. 2002లో ఓటు లేనివారు వారి తండ్రి, తల్లి, తాత, నాయనమ్మల్లో ఒకరిది ఎస్ఐఆర్ 2002 వివరాలను రెండో బాక్సు కాలమ్‌లో నింపాలి. ఈ రెండూ తెలియని వారు మూడో బాక్సు కాలమ్ పూరించాలి.

# భూ భారతి చట్టంపై రెవెన్యూ అధికారులకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

*** జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో బుధవారం రెవిన్యూ అధికారులకు భూ భారతి చట్టంపై శిక్షణ, అవగాహన విధి నిర్వహణ బాధ్యతల గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. భూ రికార్డుల నిర్వహణ, భూమి హక్కుల రికార్డు (ఆర్.ఓ.ఆర్), వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్,మ్యూటేషన్, వారసత్వంగా వచ్చిన భూములను మ్యూటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యూటేషన్, సాదా బైనామాల క్రమబద్దీకరణ, పట్టాదారు పాసుపుస్తకాలు, వివిధ రకాల రెవెన్యూ సర్వీసుల గురించి, అవగాహన కల్గి ఉండాలని తెలిపారు. భూ భారతి చట్టంలోని ముఖ్యమైన సెక్షన్ల గురించి వివరించారు. పటం, ప్రాథమిక సమాచారం, నీరు, ఇసుక, ఇతర మైనింగ్ కార్యకలాపాలపై నియంత్రణతో పాటు,కులం, నివాసం,ఆదాయం, లోకల్ ఏరియా, ఇతర ధృవీకరణ పత్రాల మంజూరు కొరకు విచారణ నివేదిక లో క్రియాశీలంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. మ్యాప్ లు ఖచ్చితంగా విధి నిర్వహణలో వెంట ఉండాలని, సెత్వార్, ఖాస్రా వంటి రికార్డులపై ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు, అసాధారణ సంఘటనలు జరిగినప్పుడు స్థానికంగా ఉండాలని,ప్రాథమిక సమాచారం ఉన్నతాధికారులకు తెలియ జేయాలని తెలిపారు. శిఖం భూములు, ప్రభుత్వ భూముల ఆక్రమణ జరగకుండా సందర్శించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ట్రైనర్ భూమి సునీల్ భూ భారతి చట్టంలో గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్, ల్యాండ్ సర్వే ఎ.డి కిషన్, ఆర్డీవోలు రమాదేవి, రామకృష్ణ, బవయ్య, ట్రైనీ ఆర్డీవో మహమ్మద్ అహ్మద్,తహశీల్దార్లు, ఆర్ ఐ లు, సర్వేయర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారిపైనే క్రికెట్, కబడ్డీతో బీఆర్ఎస్ వినూత్న నిరసన

*** రోడ్డు మధ్యలో నిలిచిన కరెంట్ పోల్స్ తొలగించాలని డిమాండ్ – చర్యలు లేకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిక**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజాస్ఫూర్తి: భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రాంనగర్‌లో భూపాలపల్లి-జంగేడు ప్రధాన రహదారి నిర్మాణం పూర్తై నెలలు గడుస్తున్నా రహదారి మధ్యలో, పక్కన ఉన్న విద్యుత్ స్తంభాలు (కరెంట్ పోల్స్) తొలగించకపోవడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు బుధవారం వినూత్నంగా ఆందోళన చేపట్టారు. రహదారిపైనే క్రికెట్, కబడ్డీ ఆడి అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మాడ హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసనలో నాయకులు మాట్లాడుతూ, రహదారి విస్తరణ పూర్తైన తర్వాత కూడా కరెంట్ పోల్స్‌ను తొలగించకపోవడం సంబంధిత శాఖల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని విద్యుత్ శాఖ, మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని రహదారికి అడ్డంగా ఉన్న కరెంట్ పోల్స్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. అధికారులు ఇప్పటికైనా స్పందించకపోతే ఉధృతంగా ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, బీఆర్ఎస్వై, బీఆర్ఎస్వీ నాయకులు దుండ్రా కుమార్ యాదవ్, చీకటి గణేష్, పెరటి అభిలాష్ రెడ్డి, బెజ్జెల వంశీ, పూసల యుగేంద్ర చారి, అంగోత్ తిరుపతి నాయక్, అకుదారి మనోహర్, సందీప్ గౌడ్, జోరు రాజ్‌కుమార్ ముదిరాజ్, ఆదిత్య, భూక్యా హరీష్ నాయక్, ఓనపాకల వంశీ, పవన్, బాలు, వినయ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ద్వితీయ మహాసభ విజయవంతం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజాస్ఫూర్తి: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ద్వితీయ మహాసభ విజయవంతంగా నిర్వహించారు. జిల్లా నాయకులు పోలం రాజేందర్, బొడ్డు సునీత అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. ఈ మహాసభకు రాష్ట్ర అధ్యక్షుడు జి. నాగయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా పోలం రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు కిషోర్, ఉపాధ్యక్షులుగా బొడ్డు సునీత, కోడెం శంకర్, సహాయ కార్యదర్శిగా జాడి మల్లేశ్వరి, కోశాధికారిగా మామిడి రాధ ఎన్నికయ్యారు. జిల్లా కమిటీ సభ్యులుగా గట్టు శంకర్, పెండ్యాల సామ్రాజ్యం, చిలుక రాజశేఖర్, బోనాల శంకరమూర్తి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు జి. నాగయ్య మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేసి నిరంతరంగా కొనసాగించాలని, నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని, పోడు, ఆక్రమిత ప్రభుత్వ భూములను సాగు చేస్తున్న అర్హులైన పేదలకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జాబ్ కార్డులు లేని అర్హులందరికీ ఉపాధి హామీ జాబ్ కార్డులు ఇవ్వాలని, గృహ స్థలాలు లేని పేదలకు ఇంటి స్థలాల పట్టాలు మంజూరు చేయాలని, అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి త్వరితగతిన నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి

**- ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా మహానేత వైయస్ఆర్**

**- పార్టీ జిల్లా కార్యదర్శి మహమ్మద్ గౌస్**



ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ కార్యదర్శి మహమ్మద్ గౌస్ మొహినుద్దీన్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మహమ్మద్ గౌస్ మోహినిద్దీన్ మాట్లాడుతూ రైతు, బడుగు,బలహీన వర్గాలు, విద్యార్థుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెలలో చిరస్మరణీయంగా నిలిచిన మహానేత వైఎస్ఆర్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఏలూరి కోటేశ్వరరావు, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, వీరాపురం లక్ష్మణ్ నాయక్,గడ్డం రాజశేఖర్, అజ్మీర సురేష్‌నాయక్, పెగడ బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి కల్పనా కార్యాలయం నిర్వహించిన పరీక్షల ఫలితాలు విడుదల

జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వ హించిన ఏఈఓ, ల్యాబ్ టెక్నీషియన్లు, సీనియర్ టిబి ల్యాబ్ సూపర్వైజర్లు, పార్ట్‌టైమ్ టీచర్ల నియామక పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి (ఎఫ్.ఏ.సి) ఆర్.కుమారస్వామి తెలిపారు. పరీక్ష ఫలితాలను జిల్లా అధికారిక వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచడంతో పాటు జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయ నోటీసు బోర్డుపై కూడా ప్రదర్శించినట్లు ఆ యన ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. సంబంధిత అభ్య ర్థులు తమ ఫలితాల ను పరిశీలించుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం జిల్లా ఉపాధి క ల్పన కార్యాల యంలోని సీనియర్ అసి స్టెంట్ జె.గీత ను 7995430401 నంబ ర్‌లో సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు..

## పిత్తాశయ రాళ్లను నిర్లక్ష్యం చేయొద్దు

*** డా. యశోద హాస్పిటల్ డాక్టర్ శ్రీమన్నారాయణ**



నల్గొండ, ప్రజాస్ఫూర్తి: పిత్తాశయ రాళ్ల(గాల్బ్లాడర్) సమస్య వయస్సు, లింగ భేదం లేకుండా అన్ని వర్గాల వారిలో పెరుగుతోందని, ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని యశోద హాస్పిటల్స్, సోమాజిగూడకు చెందిన సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా. శ్రీమన్నారాయణ అన్నారు. నల్గొండలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో ఈ సమస్య ప్రధానంగా 40సంవత్సరాలు దాటిన, అధిక బరువు ఉన్న పలుమార్లు గర్భం దాల్చిన మహిళల్లో ఎక్కువగా కనిపించేదని, ప్రస్తుతం పిల్లల నుంచి పెద్దల వరకు అందరిలోనూ ఈ సమస్యను గుర్తిస్తున్నామని తెలిపారు. పిల్లల్లో జంక్ ఫుడ్ అధికంగా తీసుకోవడం, తగినంత నీరు తాగకపోవడం, కొన్ని రక్త సంబంధిత వ్యాధులు ప్రధాన కారణాలుగా ఉంటే, పెద్దల్లో బయట ఆహారం ఎక్కువగా తీసుకోవడం, అధిక కొవ్వు పదార్థాలు తినడం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఒకేసారి ఎక్కువగా భోజనం చేయడం ప్రసవానంతర మార్పులు వంటి కారణాలు పిత్తాశయ రాళ్లకు దారితీస్తున్నాయని వివరించారు. గ్యాస్ సమస్య, కడుపు నొప్పి, ముఖ్యంగా కుడివైపు పై పొత్తికడుపులో నొప్పి, వెన్నునొప్పి, కడుపు ఉబ్బరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. చికిత్స ఆలస్యం చేస్తే కామెర్లు జ్వరం, ప్యాంక్రియాటైటిస్ సెప్సిస్ వంటి తీవ్రమైన సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పిత్తాశయ రాళ్లకు శాశ్వత చికిత్స శస్త్రచికిత్స మాత్రమేనని, రాళ్లు ఉన్నట్లు నిర్ధారణ అయిన తర్వాత వైద్యుల సలహా మేరకు సరైన సమయంలో శస్త్రచికిత్స చేయించుకోవడం ఉత్తమమని తెలిపారు. ఈ శస్త్రచికిత్సలో రాళ్లతో పాటు మొత్తం పిత్తాశయాన్ని తొలగిస్తారని వివరించారు. ప్రస్తుతం లాపరోస్కోపిక్, రోబోటిక్ విధానాల్లో శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయని, ముఖ్యంగా రోబోటిక్ శస్త్రచికిత్స ద్వారా తక్కువ నొప్పి, త్వరగా కోలుకోవడం, తక్కువ రక్తస్రావం, తక్కువ సమస్యలు వంటి ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం సుమారు ఒక నెల రోజుల పాటు వేయించిన ఆహారం, అధిక నూనె పదార్థాలు తగ్గించి, తేలికపాటి ఆహారం తీసుకోవాలని సూచించారు. పిత్తాశయ రాళ్ల వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం చాలా అరుదని, అయితే రాళ్లను ఎక్కువకాలం నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో చికిత్స పొందడం ద్వారా అనవసరమైన సమస్యలను నివారించవచ్చని డా. శ్రీమన్నారాయణ పేర్కొన్నారు. ఈ పాత్రికేయుల సమావేశంలో యశోద హాస్పిటల్స్, సోమాజిగూడకు చెందిన మేనేజర్ ఉమేష్, అసిస్టెంట్ మేనేజర్ వినోద్, పాత్రికేయ మిత్రులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## జూనోటిక్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*** నల్లగొండ నగర మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి,**

*** జిల్లా కలెక్టర్ శ్రీ బి. చంద్రశేఖర్**




నల్లగొండ, ప్రజాస్ఫూర్తి: నల్లగొండ జిల్లా పశు వైద్యశాలలో జూనోసిస్ డే సందర్భంగా నిర్వహించిన వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లగొండ నగర మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీ బి. చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల నుంచి మనుషులకు, మనుషుల నుండి పశువులకు సంక్రమించే వ్యాధులను జూనోటిక్ వ్యాధులు అని పేర్కొన్నారు. రేబిస్, జపనీస్ ఎన్సెఫలైటిస్, బ్రుసెల్లోసిస్, బర్డ్ ఫ్లూ, లెప్టోస్పిరోసిస్, టీనియాసిస్ వంటి అనేక వ్యాధులు జంతువుల ద్వారా వ్యాపించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా రేబిస్ వ్యాధి అత్యంత ప్రమాదకరమైనదని, పిచ్చికుక్క కాటు వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుందని తెలిపారు. కుక్కల జనాభా నియంత్రణ కోసం పెంపుడు మరియు వీధి కుక్కలకు జంతు జనన నియంత్రణ శస్త్రచికిత్సలు నిర్వహించడం అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం నల్లగొండలో జంతు జనన నియంత్రణ కేంద్రం పనిచేస్తుండగా, మిర్యాలగూడ దేవరకొండలో కూడా ఇటువంటి కేంద్రాల ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జూనోటిక్ వ్యాధుల నివారణలో పశుసంవర్ధక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేసి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా 210కుక్కలకు రేబిస్ నిరోధక టీకాలు వేయడంతో పాటు, బలహీనంగా ఉన్న కుక్కలకు టానిక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ శ్రీ అష్ఫక్ అలీ అమీర్, అదనపు కలెక్టర్ శ్రీ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాహుల్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ పరిశీలకులు శామ్యూల్ జాన్, జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి.వి. రమేష్, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు, వెటర్నరీ రెసిడెంట్ సర్జన్లు, పారా వెటర్నరీ సిబ్బంది, జంతు ప్రేమికులు, పెంపుడు కుక్కల యజమానులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల ఆదాయ వనరులు పెంచుకోవాలి

**: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



జనగామ,ప్రజాస్ఫూర్తి: గ్రామ పంచాయతీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందు కు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. గ్రామ పంచాయ తీ, సమగ్ర అభివృద్ధి ప్రణాళికలో భాగం గా బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్ర ధాన సమావేశ మందిరంలో పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహిం చిన శిక్షణ కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను స మర్ధవంతంగా వినియోగించి, మంజూరైన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని సూచించారు. ప్రతి గ్రామ పం చాయతీ తమ పరిధిలోని సహజ వన రులు, స్థానిక ఆదాయ మార్గాలను గు ర్తించి ఆదాయాన్ని పెంచుకునేలా ప్రత్యే క ప్రణాళికలు రూపొందించుకోవాలని చెప్పారు. తడి, పొడి, ప్లాస్టిక్ వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి శాస్త్రీయ విధానంలో నిర్వహించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. జీ రామ్ జీ పథకం కింద జాబ్ కార్డు కలిగిన ప్రతి గ్రామీణ పేద కుటుంబానికి 125 రోజుల ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవా లని, మహిళా సంఘాల అవసరాల కోసం నిర్మిస్తున్న వీఓ భవనాల పనుల ను వేగవంతం చేయాలని అధికారుల ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ భాస్కర్, డీపీఓ వెంకట్ రెడ్డి,ఈజీఎస్ పీడీ సూరి, సర్పం చులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## 8వ వార్డులో పర్యటించిన మున్సిపల్ కమీషనర్ నవీన్



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: మెదక్ పట్టణం లోని 8వ వార్డు లో బుధవారం మున్సిపల్ కమిషనర్ నవీన్ పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులో మురికి కాలువల పరిస్థితి, శానిటేషన్, ఇతర పనులు పరిశీలించారు. ప్రభుత్వం అందజేస్తున్న చెత్త బుట్టలను సద్వినియోగం పరచాలని వార్డు ప్రజలకు సూచించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలని పేర్కొన్నారు. వార్డులో పర్యటించిన కమిషనర్ నవీన్ ని స్థానిక వార్డు కౌన్సిలర్ మాయ గంగమణి మల్లేశం సత్కరించారు.

## విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి

*** విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయకుంటే సమరశీల పోరాటాలు.**

*** ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి**



మేడ్చల్ జిల్లా, ప్రజాస్ఫూర్తి: ఈ నెల 10న నిర్వహించ తలపెట్టిన కెజీ నుండి పిజి వరకు విద్యా సంస్థల బంద్ ను విజయవంతం చేయాలని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్ పిలుపునిచ్చారు. బోడుప్పల్ సర్కిల్ ఉప్పల్ డిపో లోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను పరిరక్షించాలని, విద్యార్థుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.. ఈ బంద్‌కు జిల్లాలోని విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బంధు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యాక్షులు హరీష్, జిల్లా నాయకులు కృష్ణ, మహేష్,శ్రీకాంత్, వంశీ, అభి, వినయ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## తాడిచెర్ల–2 బొగ్గు బ్లాక్ కేటాయింపు సింగరేణి భవిష్యత్తుకు భరోసా

**: బీజేపీ నేతలు**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజాస్ఫూర్తి: కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్‌ను కేటాయించడాన్ని స్వాగతిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 8 ఇంక్లైన్ గనిలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. బీఎంఎస్ ఉపాధ్యక్షుడు సుజేందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. చందుపట్ల కీర్తి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతానికి కట్టుబడి ఉందన్నారు. తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్‌లో సుమారు 182 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉండగా, 40-50 ఏళ్లపాటు ఉత్పత్తి కొనసాగించే అవకాశం ఉందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా సింగరేణికి భారీ ఆదాయం, తెలంగాణ ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు, స్థానికంగా 1,200 మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. కేటాయింపుతో సింగరేణి భవిష్యత్తు మరింత బలోపేతం అవుతుందని, కార్మికులకు దీర్ఘకాలిక ఉపాధి భరోసా లభిస్తుందన్నారు. ఈ నిర్ణయం కోల్‌బెల్ట్ ప్రాంత అభివృద్ధికి మైలు రాయిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్, రాష్ట్ర నాయకుడు బట్టు రవి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేశెట్టి గోపాల్, బీజేపీ అర్బన్ శాఖ అధ్యక్షుడు గీస సంపత్ కుమార్, బీఎంఎస్ నాయకులు అడిపే రాజు, శీలం రాజశేఖర్, నారాయణ, సదానందం, మల్లేష్, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, బీజేపీ నాయకులు తాటికంటి రవికుమార్, కొమరన్న, ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు తిప్పర్తి శ్రీధర్



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: మహబూబాబాద్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర శిశు సంక్షేమశాఖ మంత్రి ధన్నసరి సీతక్కని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులుగా నియమితులైన తిప్పర్తి శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిశారు.అలాగే ముందుగా సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీతక్క శ్రీధర్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి,కొత్త బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా జిల్లా పరిధిలో పార్టీ ఎస్సీ విభాగం బలోపేతం, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి అంశాలపై పరస్పరం చర్చించుకున్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని సామాజిక న్యాయం కేవలం కాంగ్రెస్ పార్టీ లో మాత్రమే ఉంటుందన్నారు. వీరితో పాటు ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శి శేషం కిరణ్, శ్రీనివాస్, పడిశాల విక్టర్ తదితరులున్నారు.

# కోల్ మైన్స్ ఆఫీసర్స్ ధర్నాకు బీజేపీ సంపూర్ణ మద్దతు

* రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపిన డా. చందుపట్ల కీర్తి రెడ్డి, నిశిధర్ రెడ్డి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజాస్ఫూర్తి: సింగరేణి అధికారుల సమస్యల పరిష్కారం కోరుతూ భూపాలపల్లి ఏరియా కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. చందుపట్ల కీర్తి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకమైనప్పటికీ వారి న్యాయమైన డిమాండ్లు చాలా కాలంగా పెండింగ్‌లో ఉండటం విచారకరమన్నారు. అధికారులకు రావాల్సిన పీఆర్పీ కాయిలను వెంటనే చెల్లించి, వేజ్ రివిజన్ అమలు చేయడంతో పాటు జీతాల అప్‌గ్రేడేషన్‌కు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సింగరేణి అధికారుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రిలే నిరాహార దీక్షలో పాల్గొంటున్న అధికారులను పరామర్శించి,బీజేపీ పూర్తి మద్దతు కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎరుకల రేణుక గణపతి, బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అప్పని శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సుజేందర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేశెట్టి గోపాల్, రాష్ట్ర నాయకుడు బట్టు రవి, జిల్లా ఉపాధ్యక్షుడు సామల మధుసూదన్ రెడ్డి, అర్బన్ అధ్యక్షుడు గీస సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరికి భరోసా కల్పించాలి

- వరంగల్ సీపీ ఎన్.శ్వేత



స్టేషన్ ఘన్‌పూర్/జనగామ, ప్రజాస్ఫూర్తి : పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారుడికి న్యాయం జరుగుతుందనే నమ్మకం, భరోసా కల్పించేలా పోలీసు లు వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ సూచిం చారు.బుధవారం వెస్ట్‌జోన్ పరిధిలోని స్టేషన్ ఘన్‌పూర్ పోలీస్ స్టేషన్‌ను సీపీ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సంద ర్భంగా వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ ఆమెకు పూల మొక్కను అం దజేసి స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, కార్యాలయ నిర్వహణ, వివిధ రికార్డులను సీపీ పరి శీలించారు. స్టేషన్ పరిధిలో నమోదవు తున్న నేరాల స్వరూపం, గ్రామాల పరిస్థితులు, శాంతిభద్రతల నిర్వహణ, పెం డింగ్ కేసులు తదితర అంశాలపై స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వేణును అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికా రులు, సిబ్బందిని ఉద్దేశించి సీపీ మాట్లా డుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొ న్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని,స్వీకరించిన ప్రతి ఫిర్యాదుకు తప్పనిసరిగా రసీదు అంద జేయాలని ఆదేశించారు. ఫిర్యాదుదారులు స్టేషన్‌లో ఎక్కువసేపు వేచి ఉండ కుండా అధికారులు తక్షణ చర్యలు తీ సుకోవాలని సూచించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి, బాధితులకు అవసరమైన సహాయం అందించాలని సీపీ స్పష్టం చేశారు. ప్రజల్లో పోలీసులపై విశ్వాసం పెంపొందేలా ప్రతి అధికారి బాధ్యతా యుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ పర్యటనలో వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ భీంశర్మ, స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వేణు, ఎస్ఐ మనిషా తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు వినతి



హైదరాబాద్, ప్రజాస్ఫూర్తి : నారాయణ హాస్పిటల్ నుంచి యూటర్న్ తీసుకునే విధంగా ఏర్పాటు చేయించాలని ఎమ్మెల్యే కే పి వివేకానందకు పర్యావరణ ప్రేమికుడు సామాజికవేత్త కోల రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. సూరారం ఎక్స్ రోడ్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్లైన్ వేయడం వల్ల ఒక నెలరోజుల క్రితం ఈ డివైడరు అడ్డంపెట్టి పనిచేయడం లేదని పేర్కొన్నారు చౌరస్తాలో పని పూర్తికావడంతో,ఆ డివైడర్లను తీసేసి సిగ్నల్స్ ఓపెన్ చేసి విలేజ్ నుంచి వచ్చే వాహనాలను ఎడమ ప్రక్కకు తిప్పాలని విన్నవించారు. వెంటనే స్పందించి స్థానిక ట్రాఫిక్ పోలీసులకు ఫోన్లో మాట్లాడి ఆ డివైడర్లు తీసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని దానివల్ల స్థానికంగా ఉండే కార్మికులకు విద్యార్థులకు చాలా ఇబ్బంది జరుగుతున్నదని ఎమ్మెల్యే గారికి రాతపూర్వకంగా ఇవ్వడంతో, ఎమ్మెల్యే స్పందనకు స్థానికులు అందరూ ధన్యవాదాలు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, కోల శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి కె, విక్రం రెడ్డి కాలనీ అధ్యక్షుడు సురేష్, ప్రసాద్, కేశవ్,గోపాల్ రెడ్డి, అనీఫ్,కాలనీ సభ్యులు తదితరులున్నారు.

# న్యాయ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

: బి.విక్రమ్ కుమార్

* నెలకు రూ.3 వేల స్టైపెండ్‌తో పాటు రూ.50 వేల ఆర్థిక సహాయం

జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లాలో న్యాయశాస్త్రం పూర్తి చేసిన అభ్యర్థుల నుంచి 2026-27 విద్యా సంవత్సరానికి న్యాయ శిక్షణ(లా అప్రెంటిస్‌షిప్) కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి డాక్టర్ బి.విక్రమ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. శిక్షణ పొందే అభ్యర్థులకు మూడు సవత్సరాల పాటు ప్రతి నెల రూ.3,000 ఉపకార వేతనం అందజేయడంతో పాటు పుస్తకాలు, ఫర్నీచర్ కొనుగోలు కోసం రూ. 50 వేల ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. దరఖాస్తులను అధికారిక ఈపాస్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ లో సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

# పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ వంద శాతం జరగాలి

* జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
* బీఎల్‌వోలు, బీఎల్‌ఏలు సమన్వయంతో పనిచేయాలి
* రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్




ప్రజాస్ఫూర్తి/ఖమ్మంజిల్లా : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయినట్లు, పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలు ఓటర్లచే పూరించి తిరిగి బిఎల్ఓకి ఇవ్వడం వంద శాతం జరగాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా *జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ* ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలు వివరాలు, ఓటరుచే పూర్తిచేసిన మీదట తిరిగి బిఎల్ఓకు అప్పగించడం కీలకమని అన్నారు. ఓటరు వివరాలతో పూర్తిచేసిన ఫారాలు బిఎల్ఓ తీసుకున్న మీదట అట్టి ఫారాలు డిజిటలైజేషన్ చేస్తారని, ఇట్టి వారి పేర్లు మాత్రమే ఓటరు డ్రాఫ్ట్ రోల్ లో వస్తాయని అన్నారు. ఎన్యుమరేషన్ ఫారాల్లో వివరాలు పూర్తి చేసి అందించని ఓటరు పేర్లు డ్రాఫ్ట్ రోల్ లో వుండే విధంగా ప్రతి ఒక్క ఓటరు తమ ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తి చేసి అందించాలని, ఈ ప్రక్రియలో ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని అన్నారు. ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, వాటిని పూరించిన పిదప తిరిగి స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు. ఈ దశలో బూత్ లెవల్ ఏజంట్ లు ఓటరు ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తి చేసి, బూత్ స్థాయి అధికారులకు అందజేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 99.07 శాతం పూర్తయినట్లు, కేవలం 3744 మంది ఓటర్లకు సంబంధించి అందుబాటులో లేకపోవడం, వివరాలు ట్రేస్ కాకపోవడంతో పంపిణీ కాలేదని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 31.57 ఎన్యుమరేషన్ ఫారాలు ఓటరుచే వివరాలు పూరించిన మీదట తిరిగి తీసుకున్నట్లు, డిజిటలైజేషన్ ప్రక్రియ చేపడుతునట్లు కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏ) క్రియాశీలకంగా ఉండి, వివరాల సేకరణలో సహకరించాలన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

* జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
* రెండు, మూడు రోజుల పాటు జ్వరం, జలుబు ఉంటే తప్పనిసరిగా పీహెచ్‌సీని సందర్శించాలి
* ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా పరిశుభ్రత పాటించాలి
* ప్రజల భాగస్వామ్యంతోనే సీజనల్ వ్యాధుల నివారణ సాధ్యం



ప్రజాస్ఫూర్తి/ఖమ్మంజిల్లా : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. జ్వరం, జలుబు, దగ్గు లేదా ఇతర అనారోగ్య లక్షణాలు రెండు నుంచి మూడు రోజుల పాటు కొనసాగితే వాటిని ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ను సందర్శించి వైద్య పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ తెలిపారు. స్వీయ చికిత్సకు పాల్పడకుండా వైద్యుల సూచనల మేరకు చికిత్స తీసుకోవడం ద్వారా వ్యాధులు తీవ్రం కాకుండా నివారించవచ్చన్నారు. సీజనల్ వ్యాధుల నివారణలో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇంటి నీటి ట్యాంకులను కూడా క్రమం తప్పకుండా శుభ్రం చేయడంతో పాటు మూతలు వేసి ఉంచాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు, స్థానిక సంస్థలు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. అప్రమత్తంగా ఉంటూ అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించడం ద్వారా తమ కుటుంబాన్ని, సమాజాన్ని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా కాపాడవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కాగజ్‌నగర్‌లో రూ.50 లక్షలతో నిర్మించిన భవనం ప్రారంభం

* పోటీ పరీక్షలకు యువత వినియోగించుకోవాలి

: ఎంపీ గొడం నగేష్



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా,ప్రజా స్ఫూర్తి: గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని, యువత వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఎంపీ గొడం నగేష్ అన్నారు. జిల్లాలోని కాగజ్‌నగర్ పట్టణం కాపువాడలో రూ.50లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రంథాలయ భవనాన్ని బుధవారం కలెక్టర్ కె. హరిత, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు, ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కామ్రే అనిల్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సమాజంలో విజ్ఞాన వికాసానికి గ్రంథాలయాలు కీలకమని పేర్కొన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. జాతీయ, అంతర్జాతీయ పరిణామాలతో పాటు భారత చరిత్ర, సంస్కృతికి సంబంధించిన విలువైన గ్రంథాలు ఇక్కడ అందుబాటులో ఉంటాయని తెలిపారు. గ్రంథాలయాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, స్థానికులు పాల్గొన్నారు.

# వినాయక్ నగర్ రైల్వే గేటు వద్ద

## ప్రతిపాదిత రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని విరమించాలి

* స్థానికుల విజ్ఞప్తి




మల్కాజిగిరి నియోజకవర్గంలోని వినాయక్ నగర్ డివిజన్ పరిధిలో వినాయక్ నగర్ చౌరస్తా-సంతోషిమాత చౌరస్తా మధ్య ఉన్న రైల్వే గేటు వద్ద ప్రతిపాదించిన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని విరమించాలని స్థానిక ప్రజలు కోరారు. ఈ సమస్యను స్థానికులు మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి దృష్టికి తీసుకెళ్లగా, ఆమె ఈ విషయాన్ని ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే ఈ ప్రాంతంలోని రహదారులు చాలా ఇరుకుగా ఉన్నందున ఇక్కడ రైల్వే అండర్ బిట్స్ నిర్మిస్తే స్థానికుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడటంతో పాటు చిన్న వ్యాపారాలు దెబ్బతింటాయని, అత్యవసర సమయాల్లో అంబులెన్స్ వంటి వాహనాల రాకపోకలకు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని ఆమె వివరించారు. దీనిపై స్పందించిన ఎంపీ సమస్యను పరిశీలిస్తామని హామీ ఇవ్వగా, ఆయన సూచన మేరకు రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ మల్లికార్జున్ సంబంధిత ప్రాంతాన్ని సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో హాజరైన స్థానికులు అధికారులకు తమ అభిప్రాయాలను తెలియజేశారు. త్వరలో ఎంపీ ఈటల రాజేందర్‌ను కూడా ఈ ప్రాంతానికి తీసుకువచ్చి సమస్యను ప్రత్యక్షంగా వివరిస్తామని క్యానం రాజ్యలక్ష్మి తెలిపారు.

# కేంద్ర సెక్రటరీ (కోఆర్డినేషన్) నిర్వహించిన విసిలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

* తెలంగాణలో చేపట్టిన నీటి పారుదల, రైల్వే ప్రాజెక్ట్‌ల పెండింగ్ భూసేకరణ అంశాలపై సమీక్ష
* కాజీపేట–విజయవాడ మూడో రైల్వే లైన్ భూసేకరణపై సమీక్ష
* కాజీపేట–విజయవాడ మూడో రైల్వే లైన్ ప్రాజెక్టులో ఖమ్మం జిల్లాలో పెండింగ్ భూసేకరణ పూర్తయినట్లు వెల్లడి



ప్రజాస్ఫూర్తి/ఖమ్మంజిల్లా : న్యూఢిల్లీ కేబినెట్ సెక్రటేరియట్ నుండి సెక్రటరీ (కోఆర్డినేషన్) మనోజ్ గోవిల్ బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే తెలంగాణలో చేపట్టిన నీటి పారుదల, రైల్వే ప్రాజెక్టుల పురోగతిని, కాజీపేట- విజయవాడ మూడో రైల్వే లైన్ (విద్యుదీకరణతో సహా) ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాకు సంబంధించి కాజీపేట- విజయవాడ మూడో రైల్వే లైన్ విద్యుదీకరణ ప్రాజెక్టు కోసం పెండింగ్‌లో ఉన్న 0.786 హెక్టార్ల భూసేకరణను 2026 మే నెలలో పూర్తి చేసి సమస్యను పరిష్కరించినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వీడియో కాన్ఫరెన్స్‌లో వెల్లడించారు.

# పోడు భూముల సమస్యపైచలో ఐటిడిఏ జయప్రదం చేయండి

* సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు




ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం : కొత్తగూడెం పట్టణంలో గల సిపిఎం జిల్లా కార్యాలయం మంచి కంటి భవనంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో వలస ఆదివాసీలు పోడు భూముల సమస్యపై ఈనెల 13వ తేదీన ఐటీడీఏ ముట్టడి కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన తెలుపుతూ, గత ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇచ్చినప్పటికీ పూర్తిస్థాయిలో పట్టాలు ఇవ్వకపోవడం వలన నేటికీ ఆ సమస్య వ్యవసాయ సీజన్లో ముందుకు వస్తోందని తెలిపారు. జిల్లాలో ఇప్పటికీ ముప్పై రెండువేల మందికి సుమారు లక్ష యాభైవేల ఎకరాలకు పోడు పట్టాలు పెండింగ్లో ఉన్నాయని కొత్తగా పట్టాలు ఇవ్వకపోవడం వలన పోడు సాగుదారులు తీవ్రమైన ఇబ్బందులకి గురవుతున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ,లిక్కి బాలరాజు పాల్గొన్నారు.

# ప్రజా నాయకుడు వైఎస్సార్ ఆశయాలే కాంగ్రెస్ కార్యకర్తలకు స్ఫూర్తి

: కడకంచి బాలమణి శ్రీనివాస్



జనగామ, ప్రజాస్ఫూర్తి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత ప్రజానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ని ర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొమ్మూరి ప్రతా ప్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దోర్నాల వెంకటేశ్వర్లు అధ్య క్షతన కార్యక్రమం జరిగింది. మొదట లే బర్ అడ్డా వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాని కి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ కడకంచి బా లమణి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివ రాజ్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని వైఎస్సా ర్ చిత్రపటానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. అనంతరం కేక్ కట్ చే సి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ, పేదల సంక్షేమమే ధ్యేయంగా పా లన సాగించిన నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అం దించడంతో పా టు విద్య, వ్యవసాయ రంగాల్లో చేపట్టి న సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. వైఎస్సా ర్ ఆశయాలు, సేవా స్ఫూర్తిని కొనసాగి స్తూ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజాసేవ లో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుండా శ్రీధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి, మహిళా కాం గ్రెస్ నాయకురాలు వంగాల కళ్యాణి, డీసీసీ ప్రధాన కార్య దర్శి మేడ శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సి లర్లు, జిల్లా, మండల, గ్రామ స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరాటే నగేష్ కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్



మెదక్, ప్రజాస్ఫూర్తి: మెదక్ పట్టణానికి చెందిన కరాటే శిక్షకుడు నగేష్ తండ్రి మల్లూరు శ్రీనివాస్ మృతి చెందడంతో వారి కుటుంబాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్‌గౌడ్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా నగేష్ నివాసానికి వెళ్లిన నరేష్ గౌడ్, శ్రీనివాస్ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుమారులు కరాటే నగేష్, జగదీష్ లను ఓదార్చి, ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గంగాధర్, కోఆప్షన్ సభ్యుడు తాహెర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ ఒమర్ మొహియుద్దీన్, మహ్మద్ ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

* గ్రామస్థాయిలో సైబర్ నేరాలపై అవగాహన పెంచాలి. ఎస్పీ డా" శబరీష్, ఐపీఎస్



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి; మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా" శబరిష్ బుధవారం డోర్నకల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ నిర్వహణ, పెండింగ్ కేసుల పురోగతి, రికార్డుల నిర్వహణ, రిసెప్షన్, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా స్టేషన్‌లోని పెండింగ్ కేసుల వివరాలను సమీక్షించి దర్యాప్తు వేగవంతం చేసి నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు సత్వర న్యాయం అందేలా ప్రతి కేసును బాధ్యతాయుతంగా విచారించాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి, వారి సమస్యలను ఓర్పుతో విని చట్టపరమైన పరిష్కారం చూపాలని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పోలీసింగ్ ఉండాలని, ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండే సేవా దృక్పథంతో విధులు నిర్వహించాలని సూచించారు.ప్రతి కేసు,ఎఫ్ఐఆర్, దర్యాప్తు పురోగతి, స్టేషన్ దినచర్యలు, ఇతర ఆన్‌లైన్ రికార్డులను ఎప్పటికప్పుడు 100 శాతం నమోదు చేయాలని, ఎలాంటి పెండింగ్ ఉండరాదని స్పష్టం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం, కేసుల దర్యాప్తులో జాప్యం, ఆన్‌లైన్ అప్‌డేట్లలో ఆలస్యం, ప్రజలతో అమర్యాదకరంగా ప్రవర్తించడం వంటి అంశాలను ఏమాత్రం సహించబోమని హెచ్చరించారు. ప్రతి అధికారి, ప్రతి పోలీస్ సిబ్బంది బాధ్యతాయుతంగా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.

# మైనారిటీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ

* లబ్ధిదారులతో పాటు మైనారిటీ గురుకుల వసతి గృహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే గండ్ర, కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజాస్ఫూర్తి: రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి, ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రాధాన్యం ఇస్తోందని గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. జిల్లా కేంద్రంలోని మంజూర్ నగర్‌లో తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ మైనారిటీ మహిళ శక్తి పథకం కింద మైనారిటీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో పాటు రాహుల్ శర్మ పాల్గొని లబ్ధిదారులకు కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలో దరఖాస్తు చేసుకున్న 275మంది అర్హులందరికీ కుట్టు మిషన్లు అందజేస్తామని, తొలి విడతలో 200మందికి పంపిణీ చేసినట్లు తెలిపారు. రంజాన్ సందర్భంగా 'తోఫా' అందిస్తున్నామని, 50మసీదుల నిర్మాణానికి ఒక్కో మసీదుకు రూ.30వేల చొప్పున మంజూరు చేసినట్లు వెల్లడించారు. అలాగే మైనారిటీ గురుకులాన్ని పాత జిల్లా కలెక్టర్ కార్యాలయ భవనానికి మార్చామని, ప్రస్తుతం 402మంది విద్యార్థులు అక్కడ చదువుతున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అర్హులైన ప్రతి మైనారిటీ మహిళకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉచిత కుట్టు మిషన్లను స్వయం ఉపాధికి వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్ మైనారిటీ గురుకుల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థుల వసతులు, భోజన నాణ్యత, చదువుల గురించి ఆరా తీశారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరించి, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. కుమారస్వామి, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంతిమయాత్రలో విషాదం.. హోంగార్డుకు ఎస్పీ కన్నీటి నివాళి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజాస్ఫూర్తి: అనారోగ్యంతో మృతి చెందిన జిల్లా పోలీసు శాఖ హోంగార్డు శ్రీనివాస్‌కు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ భావోద్వేగపూరితంగా చివరి వీడ్కోలు పలికారు. బుధవారం శ్రీనివాస్ మృతదేహం వద్దకు చేరుకున్న ఎస్పీ పూలమాల వేసి నివాళులర్పించి, కొద్దిసేపు మౌనం పాటిస్తూ ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్పీ, వారి దుఃఖంలో తాము భాగస్వాములమని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. శాఖ తరఫున కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. హోంగార్డు శ్రీనివాస్ మృతి జిల్లా పోలీసు కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టిందని అధికారులు, సహచర సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, హోంగార్డులు, పోలీసు సిబ్బంది పాల్గొని శ్రీనివాస్‌కు ఘనంగా నివాళులర్పించారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

* రైతు భరోసా నిధుల విడుదలతో మరోసారి మాట నిలబెట్టుకున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: రైతు భరోసా నిధుల విడుదలను స్వాగతిస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ ల ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య,, పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వర్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది,, మున్సిపల్ వైస్ చైర్మన్ యండి షఫీ ఉల్లాలు పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం



తన చిత్తశుద్ధిని నిరూపిస్తోందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ, రైతులకు ఆర్థిక భరోసా కల్పించేలా రైతు భరోసా నిధులను తొమ్మిది రోజులలో 68 లక్షల రైతులకు నేరుగా వారి ఖాతాల్లో 7 వేల కోట్ల రూపాయలను జమ చేస్తూ ప్రభుత్వం రైతు కుటుంబాలకు అండగా నిలుస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, పేదలకు రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తుందని, కుల గణన చేసిందని, ఎస్సి వర్గీకరణకు ఆమోదం తెలిపిందని అన్నారు. యాభై వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని అన్నారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఎస్ ఆర్ ఎస్ పి కాలువలను తవ్వించారని, గోదావరి జలాలను సూర్యాపేటకు తీసుకుని వచ్చిన ఘనత దామోదర్ రెడ్డి కి దక్కుతుందని అన్నారు. రైతు సంక్షేమం విషయంలో ముఖ్యమంత్రి శ్రీవంత్ రెడ్డి నాయకత్వం రాష్ట్ర వ్యవసాయ రంగానికి కొత్త దిశను చూపుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 22A నిషేధిత జాబితా జీవో రద్దు చేయాలి

: మల్కాజిగిరి బీఆర్ఎస్ నాయకులు

మల్కాజిగిరి, ప్రజాస్ఫూర్తి: మల్కాజిగిరి పరిధిలోని పలు కాలనీల సర్వే నంబర్లను 22A నిషేధిత జాబితాలో చేర్చి క్రయవిక్రయాలను నిలిపివేసిన ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని మల్కాజిగిరి బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు బుధవారం మల్కాజిగిరి సబ్‌రిజిస్ట్రార్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ ఇంచార్జ్ బద్దం పరుశురాం రెడ్డి మాట్లాడుతూ, 22A నిషేధిత జాబితాలో ఉన్న కాలనీలను తొలగించి యథావిధిగా రిజిస్ట్రేషన్లు నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జేఏసి వెంకన్న మాట్లాడుతూ ఈ నిర్ణయం



వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజలకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం వెంటనే జీవోను పునఃసమీక్షించాలని కోరారు. నేరేడ్మెట్, ఆర్కే పురం, డిఫెన్స్ కాలనీ, మౌలాలి, గౌతమ్ నగర్, మల్కాజిగిరి తదితర ప్రాంతాల కాలనీలను 22A జాబితా నుంచి తొలగించాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉన్నతాధికారులు, సంబంధిత మంత్రుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి ప్రజలకు న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు.

# నిజాయితీయే పెట్టుబడి, అభివృద్ధి యే సంకల్పం

: ఎమ్మెల్యే కడియం

స్టేషన్ ఘన్‌పూర్/జనగామ,ప్రజాస్ఫూర్తి : రాజకీయాల్లో నిజాయితీ.. ప్రజల విశ్వాసమే తనకు అతి పెద్ద పెట్టుబడి అని,నియోజకవర్గ అభివృద్ధే తన ఏకైక సంకల్పమని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే, కడియం శ్రీహరి అన్నారు. తన 75వ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడుతూ, ఒకప్పుడు కరువు, వలసలకు నిలయంగా ఉన్న స్టేషన్ ఘన్‌పూర్ నేడు సాగునీటి సౌకర్యాలతో పచ్చని పంటలతో కళకళలాడుతోందన్నారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందించడం తన ప్రజాప్రతినిధి జీవితంలో అత్యంత సంతృప్తినిచ్చిన అంశమని పేర్కొన్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు




100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా సుమారు రూ.1,600 కోట్ల విలువైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, అందులో రూ.270 కోట్లతో ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధి, మున్సిపాలిటీ పరిధిలో రూ.60 కోట్లతో వివిధ పనులు చేపడుతున్నట్లు వివరించారు.. ప్రస్తుతం మంజూరైన అన్ని అభివృద్ధి పనులను రాబోయే ఏడాదిలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తనను ఆదరించి ప్రజాప్రతినిధిగా నిలబెట్టిన నియోజకవర్గ ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయ జీవితంలో అవినీతికి తావు లేకుండా ప్రజాసేవకే ప్రాధాన్యం ఇచ్చానని కడియం శ్రీహరి పేర్కొన్నారు.

# గిరిజన పూజారిపై దాడి చేసిన కానిస్టేబుల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

* ఎస్పీని కలిసి ఫిర్యాదు చేసిన జేఏసీ నాయకులు

ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: గిరిజన పూజారిపై విచక్షణ రహితంగా దాడిచేసి హత్యాయత్నం చేసిన పోలీస్ శాఖకు చెందిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ బానోత్ వీరు నాయక్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజును బుధవారం ఎస్పీ కార్యాలయంలో కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరు నాయక్ మాట్లాడుతూ పాల్వంచ నవభారత్‌లోని తాటిపల్లి విల్లాస్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న గిరిజన పూజారి భూక్య మంగీలాల్‌పై ఈనెల 4వ తేదీన అదే విల్లాస్‌లో నివాసం ఉంటున్న పోలీస్ శాఖలో పనిచేస్తున్న సంతోష్ అనే వ్యక్తి విచక్షణరహితంగా దాడిచేసినట్లు చెప్పారు. గిరిజన పూజారి అని కూడా



చూడకుండా, బంజారా జాతికి చెందిన మంగీలాల్‌ను కులం పేరుతో, అసభ్య పదజాలంతో తీవ్ర దుర్భాషలాడాడని అన్నారు. ఈ ఘటనను ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. ఈ విషయమై పాల్వంచ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ నిందితుడు పోలీస్ శాఖకు చెందిన వ్యక్తి కావడంతో ఇప్పటివరకు కేసు నమోదు చేయలేదని, జరిగిన ఘటన మొత్తం సిసి టివిలో రికార్డు అయినప్పటికీ పోలీసులు విచారణ చేపట్టడంలో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. పోలీసుల నిర్లక్ష్య వైఖరిపై బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు ఫిర్యాదు చేశామని చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విలేకరుల సమావేశంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు మాలోత్ శివ నాయక్, జేఏసీ ట్రెజరర్ బానోత్ రమేష్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్, మాడల్ ఫుల్ సింగ్, రాకేష్ నాయక్, రాష్ట్ర సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి వినోద్ నాయక్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులతో పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

జనగామ, ప్రజాస్ఫూర్తి : పట్టణం లోని కలెక్టరేట్ సబ్‌స్టేషన్ పరిధిలో చేపట్టనున్న అభివృద్ధి పనుల కారణంగా నేడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5.20 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. మున్సిపాలిటీ డ్రైనేజీ పనులు, విద్యుత్ లైన్ షిఫ్టింగ్, ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేపట్టనున్న నేపథ్యంలో ఈ విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ ఏ.ఈ వెల్లడించారు. పనుల సమయంలో ప్రజలు సహకరించాలని, అత్యవసర అవసరాలకు ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరా నిలిచే ప్రాంతాల్లో సెంట్ మేరీస్ స్కూల్, సాన్ మారియా స్కూల్స్ ఎదురుభాగం, జ్యోతి నగర్, లైఫ్ కేర్ హాస్పిటల్ పరిసర ప్రాంతాలు, కొన్యాల జనార్దన్ రెడ్డి నివాస పరిసరాలు, జూకంటి యాదగిరి, మోట లింగయ్య నివాసాల పరిసర ప్రాంతాలు, గోల్డెన్ కాలనీ ఉన్నాయి. అభివృద్ధి పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

# డిపిఆర్ఓ సంపత్ కుమార్ సేవలు అభినందనీయం

* టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్



కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా,ప్రజా స్ఫూర్తి: సమాచార పౌర సంబంధాల అధికారి (డిపిఆర్ఓ) సంపత్ కుమార్ జర్నలిస్టులకు అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్ కొనియాడారు. ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన జాతీయ సదస్సుకు ఆసిఫాబాద్ జిల్లా నుండి డిపిఆర్ఓ సంపత్ కుమార్ ఎంపికై హాజరైన సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలో డిపిఆర్ఓ కార్యాలయంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ మారుమూల వెనుకబడిన జిల్లా నుండి కేంద్ర ఎన్నికల సంఘం సదస్సుకు సంపత్ కుమార్ హాజరు కావడం జిల్లాకే ఎంతో గర్వకారణమన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం డిపిఆర్ఓ నిరంతరం శ్రమిస్తున్నారని, అర్హులైన జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా చొరవ చూపుతున్నారని ప్రశంసించారు. ప్రభుత్వానికి, పాలకులకు జర్నలిస్టులకు మధ్య వారధిగా ఉంటూ సమాచారాన్ని ఎప్పటికప్పుడు వేగంగా చేరవేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎస్. వేణుగోపాల్, టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి దేవునూరి రమేష్, ప్రెస్ క్లబ్ కోశాధికారి శ్రీధర్, జిల్లా నాయకులు నగరారే తారు, సురేష్ చారి, రాధాకృష్ణ చారి, రాజు, జానకిరామ్, నితీష్, మోహన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించిన ఆవాజ్ కమిటీ




జనగామ, ప్రజాస్ఫూర్తి : పట్టణ ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సార్ -స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ) కార్యక్రమానికి సంబంధించి సహాయ శిబిరాన్ని మంగళవారం పట్టణంలో నిర్వహించారు. ఈ శిబిరం లో 2002 ఓటర్ల జాబితా (ఎలక్టరల్ రోల్స్ ) ఆధారంగా ఓటరు వివరాలను ఎలా గుర్తించాలి, సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ ను ఎలా గుర్తించాలి, ఎన్యుమరేషన్ ఫారమ్‌ను ఎలా నింపాలనే అంశాలపై పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు. శిబిరానికి ఫారమ్‌లతో వచ్చిన వారికి వాటిని సక్రమంగా నింపే విధానాన్ని వివరించడంతో పాటు, అవసరమైన వారికి అక్కడికక్కడే ఫారమ్‌లు పూర్తి చేయించి సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆవాజ్ కమిటీ జిల్లా కార్యదర్శి మహమ్మద్ అజారుద్దీన్ మాట్లాడుతూ, ప్రతి ఓటు ఎంతో విలువైనదని పేర్కొన్నారు. ప్రతి ఓటరు ఎన్యుమరేషన్ ఫారమ్‌ను పూర్తిగా చదివి, సరైన వివరాలతో బాధ్యతాయుతంగా నింపి సంబంధిత బీఎల్ వోకు అందజేయాలని సూచించారు. అలాగే భవిష్యత్ అవసరాల కోసం ఫారమ్‌కు సంబంధించిన ఒక ప్రతిని తమ వద్ద భద్రంగా ఉంచుకోవాలని కోరారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి అర్హత కలిగిన ఓటరు భాగస్వామి కావాలని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆవాజ్ కమిటీ ప్రతినిధులు పిలుపునిచ్చారు.

# ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజాస్ఫూర్తి: మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేకర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా మాజీ జిల్లా అధ్యక్షుడు, 9వ వార్డు కౌన్సిలర్ అప్పం కిషన్ కొంపెల్లి గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు, పేదల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్ పాలన సాగించారని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. వైఎస్సార్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణమూర్తి, రవీందర్, నరేష్, ప్రవీణ్, సతీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా

# తగ్గేదేలే!

## కెరీర్‌లో దూసుకెళ్తున్న అందాల భాములు





- వరుస అవకాశాలతో బిజీబిజీగా హీరోయిన్లు
- కాయదు లోహర్ చేతిలో ఏడు ప్రాజెక్టులు
- ప్రీతి ముకుందన్ ఖాతాలో కొత్త సినిమాలు
- భాగ్యశ్రీకి వరుస అవకాశాలు..
- మళ్లీ క్రేజ్ కోసం కృతి శెట్టి ప్రయత్నాలు

సినీ రంగంలో విజయాలు, అపజయాలు సహజం. అయితే, హీరోల కెరీర్‌తో పోలిస్తే హీరోయిన్ల కెరీర్ సున్నితంగా ఉంటుంది. ఒక సినిమా ఆశించిన స్థాయిలో ఆడకపోయినా హీరోలు కొంత విరామం తీసుకుని మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంటుంది. హీరోయిన్ల విషయంలో మాత్రం పరిస్థితి కాస్త భిన్నంగా ఉంటుంది. వరుస పరాజయాలు ఎదురైతే అవకాశాలు తగ్గిపోవడం, కెరీర్‌పై ప్రభావం పడడం ఇండస్ట్రీలో సాధారణంగానే కనిపిస్తుంది. అయితే ఒకటి రెండు పరాజయాలతోనే కెరీర్ ముగిసిపోదని పలువురు యంగ్ హీరోయిన్లు నిరూపిస్తున్నారు. సరైన కథలు, మంచి పాత్రలు దొరికితే మళ్లీ పుంజుకోవచ్చని చూపిస్తున్నారు. గతంలో వరుసగా ఎదురుదెబ్బలు తిన్నా.. ప్రస్తుతం కొత్త సినిమాలతో బిజీ అవుతూ తమ స్థానాన్ని నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.

### భాగ్యశ్రీ బోర్సే..

యంగ్ బ్యూటీ భాగ్యశ్రీ సైతం వరుస పరాజయాలు ఎదురైనా వరుస అవకాశాలు దక్కించుకుంటూ ముందుకు సాగుతోంది. తెలుగులో ఇప్పటివరకు ఆమెకు చెప్పుకోదగ్గ సక్సెస్ దక్కలేదు. మిస్టర్ బచ్చన్ మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత కింగ్డమ్, కాంత, ఆంధ్రా కింగ్ తాలూకా చిత్రాల్లో నటించిన ఆశించిన స్థాయిలో సక్సెస్ కాకపోయినా నటనకు మంచి మార్కులే పడ్డాయి. అయితే, తాజాగా అక్కినేని అఖిల్ సరసన 'లెనిన్' మూవీలో నటిస్తోంది. ఈ మూవీ నెల 10న రిలీజ్ కానుంది. అలాగే, ప్రస్తుతం శివకార్తికేయన్ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. అలాగే, స్వప్న సినిమాస్ బ్యానర్‌లోనూ ఓ ప్రాజెక్ట్ చేయబోతోంది. మలయాళ చిత్ర పరిశ్రమలో సూపర్‌స్టార్ మోహన్‌లాల్‌తో కలిసి నటించే ఛాన్స్ దక్కించుకోవడం విశేషం.



### • కృతిశెట్టి

కృతి శెట్టి కూడా వరుస పరాజయాల నుంచి బయటపడేందుకు ప్రయత్నిస్తోంది. కెరీర్ ప్రారంభంలోనే తెలుగులో భారీ విజయాలు అందుకున్న ఈ భామకు తర్వాత వరుసగా ఎదురుదెబ్బలు తగిలాయి. ప్రస్తుతం కథల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటూ ముందుకు సాగుతోంది. ప్రస్తుతం అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో కృతి నటిస్తోంది. ఈ సినిమా తన కెరీర్‌కు టర్నింగ్ పాయింట్‌గా మారుతుందని ఆశిస్తోంది. ప్రస్తుతం తమిళంలో జీనీ మూవీలోని నటిస్తోంది.

### • ప్రీతి ముకుందన్

ప్రస్తుతం తెలుగులో వరుస అవకాశాలు అందుకున్నంటున్న బ్యూటీ ప్రీతి ముకుందన్. తెలుగులో 'కన్నప్ప' మూవీ తర్వాత అవకాశాలు రాకపోవడంతో కెరీర్‌పై సందేహాలు వ్యక్తమయ్యాయి. తమిళంలో ఆమె నటించిన 'బ్లాస్ట్' మూవీకి మంచి స్పందన వచ్చింది. ఈ సినిమా విడుదలకు ముందే శర్వానంద్ సరసన నటించే అవకాశాన్ని అందుకోవడం విశేషం. ఇప్పటికే యంగ్ హీరో రోషన్ మేకతో 'ఏమో ఏమో ఇది' మూవీలో నటిస్తోంది. ఈ రెండు సినిమాలు విజయవంతమైతే టాలీవుడ్‌లో బిజీ హీరోయిన్ అయ్యే అవకాశాలున్నాయి. తమిళంలో దషమకన్ మూవీతో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తోంది.



### కయాదు లోహార్

అసోం బ్యూటీ కయాదు లోహార్ తెలుగులో 'ఫంకీ' మూవీలో నటించింది. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. దాంతో ఈ అమ్మడు ఆమె కెరీర్‌పై చర్చ మొదలైంది. ఈ సినిమా తర్వాత అవకాశాలు తగ్గిపోతాయని, కెరీర్‌పై ప్రభావం పడుతుందని చాలామంది భావించారు. కానీ కాయదు మాత్రం ఆ అంచనాల ను తలకిందులు చేస్తూ వరుస అవకాశాలను దక్కించుకుంటోంది. ప్రస్తుతం వరుసగా ఏడు సినిమాల్లో నటిస్తుండడం విశేషం. దీన్నిబట్టి సౌత్‌లో అసోం బ్యూటీకి ఎంత క్రేజ్ ఉందో తెలుస్తుంది. తెలుగులో నాని సరసన 'ది ప్యారడైజ్' మూవీలో కనిపించనుంది. హొంబలే ఫిలిమ్స్ నిర్మాణంలో సూర్య హీరోగా తెరకెక్కనున్న మూవీలోని హీరోయిన్‌గా ఎంపికైంది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.